Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 21] AMARAVATI, MONDDAY, 22nd NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. BILL No. 21 of 2021.

**A BILL TO REPEAL THE ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY REPEAL ACT, 2020 AND THE ANDHRA PRADESH DECENTRALIZATION AND INCLUSIVE DEVELOPMENT OF ALL REGIONS ACT, 2020 AND FOR MATTERS ANCILLARY THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second year of Republic of India as follows:1.

1. (1) This Act may be called the Andhra Pradesh Decentralization and Inclusive Development of all Regions Repeal Act, 2021. Short title and commencement

(2) It shall come into force at once.

2. Save as hereinafter provided, the following Acts are hereby repealed: Repeal of Acts.

(a) The Andhra Pradesh Capital Region Development Authority Repeal Act, 2020 (Act No. 27 of2020);

(b) Andhra Pradesh Decentralization and Inclusive Development of All Regions Act. 2020 (Act No. 28 of 2020).

Revival of Acts 11 of 2014.

**3.** (1) The Andhra Pradesh Capital Region Development Authority Act, 2014 (Act No. 11 of 2014) is hereby revived.

(2) All the assets and liabilities of any nature, whatsoever, transferred to the Amravati Metropolitan Region Development Authority **['AMRDA']** shall revert and stand re-transferred to the revived Andhra Pradesh Capital Region Development Authority **['CRDA']**.

(3) Every person employed immediately before the coming into force of this Act in the AMRDA shall be deemed to be employed in the CRDA.

Provided that the Government shall have the power to redeploy persons under the employment of AMRDA to other similar Authorities or to other local bodies in the State or to any other government department or agency subject to such guidelines as may be framed for the purpose.

Power to Remove Difficulties.

**4.** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the State Government may, by order, do anything not inconsistent with the provisions of this Act as may appear to it to be necessary or expedient for removing the difficulty:

(2) Every order made under this Section shall be laid, as soon as may be after it is made, before each House of Legislature.

***

## STATEMENT OF OBJECTS AND REASONS

Whereas the Andhra Pradesh Decentralization and Inclusive Development of all Regions Act, 2020 and the Andhra Pradesh Capital Region Development Authority Repeal Act, 2020 [hereinafter collectively referred to as 'the said Enactments'] were enacted with the purpose of providing for a decentralised and all-round development of all parts of the State of Andhra Pradesh in line with the long-cherished promise of the SriBagh Pact and development of backward areas of the state including Uttarandhra and by duly taking note of the periodic regional agitations eventually leading to the bifurcation of Andhra Pradesh.

And whereas the said enactments, at the same time, strived to protect the interests of the stakeholders of the erstwhile Capital Region as envisaged in the Andhra Pradesh Capital Region Development Authority Act, 2014.

And whereas various complaints were made and cases filed against the said Enactments including on the ground of lack of adequate opportunity of hearing to the stakeholders and also on the grounds of some objections raised by certain members of the Andhra Pradesh State Legislative Council with respect to the referral to a Select Committee.

And whereas in this backdrop, the subject matter needs further study and consultations to impart further clarity to the policy of decentralisation of the State and explanation to all sections of people exhaustively.

And whereas the Government intends to repeal the said Acts to enable further consultations with all the stakeholders once again and to present a suitable legislation in future addressing all the concerns of all the regions of the State favouring decentralisation.

And whereas while the matters stood thus, to vividly explain all the good intentions of the Government in relation to decentralized development of all the regions including by providing multiple capitals, to improve the framework and provisions of law in this regard, to fulfil the aspirations of the people of a II the regions of the State and to bring forward suitable legislations to achieve the above stated objectives of decentralized development, it has been decided to the repeal the said Enactments.

Accordingly, this bill seeks to give effect to the above decisions.

**BUGGANA RAJENDRANATH,**

Minister for Finance,
Planning, Legislative Affairs
and Commercial Taxes

**Memorandum under Rule 95 of the Rules of the Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly**

The Andhra Pradesh Decentralization and Inclusive Development of all Regions Repeal Bill, 2021 after it is passed by the legislature of the state may be submitted to the Governor for his assent under Article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH,**

Minister for Finance,
Planning, Legislative Affairs
and Commercial Taxes

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**
**2021, నవంబర్, 22 వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 21వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ రద్దు చట్టము, 2020 మరియు ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ చట్టము, 2020ల రద్దు మరియు అందుకు అనుషంగికమైన విషయముల కొరకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ రద్దు చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

2. ఇందు ఇక మీదట నిబంధించినట్లు తప్ప, ఈ క్రింది చట్టములను ఇందుమూలముగా రద్దు చేయడమైనది. చట్టముల రద్దు.

ఎ. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ రద్దు చట్టము, 2020 (2020లోని 27వ చట్టము);

బి. ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ చట్టము, 2020 (2020లోని 28వ చట్టము).

3. (1) ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014 (2014లోని 11వ చట్టము)ను ఇందు మూలముగా పునరుద్ధరించడమైనది. 2014లోని 11వ చట్టమును పునరుద్ధరించుట.

(2) అమరావతి మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ['ఏఎమ్ఆర్‌డిఏ']కు బదిలీ చేయబడిన అన్ని ఆస్తులు మరియు అప్పులు, అవి ఏ స్వభావమునకు చెందినవైననూ, పునరుద్ధరించబడిన ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ['సిఆర్‌డిఏ']కు తిరిగి సంక్రమించవలెను మరియు బదిలీ చేయబడవలెను.

(3) ఏఎంఆర్‌డిఏలో ఈ చట్టము అమలులోనికి వచ్చుటకు అవ్యవహిత పూర్వము నియమించబడిన ప్రతియొక వ్యక్తి సిఆర్‌డిఏలో నియమించబడినట్లుగనే భావించబడవలెను:

అయితే, ప్రభుత్వము, ఈ ప్రయోజనము నిమిత్తం రూపొందించబడునట్టి మార్గదర్శములకు లోబడి, ఏఎంఆర్‌డిఏలో నియమించబడిన వ్యక్తులను రాష్ట్రములోని అదే విధమైన ఇతర ప్రాధికార సంస్థలు లేక ఇతర స్థానిక సంస్థలు లేదా ఏదేని ఇతర ప్రభుత్వ శాఖ లేక ఏజెన్సీలో తిరిగి నియమించుటకు అధికారమును కలిగియుండును.

ఇబ్బందులను తొలగించుటకు అధికారము.

4. (1) ఈ చట్టములోని నిబంధనలను అమలు చేయుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో, రాష్ట్ర ప్రభుత్వము, ఈ చట్టములోని నిబంధనలకు అసంగతముకాని అట్టి ఇబ్బందిని తొలగించుటకు అవసరమని లేక ఉపయుక్తమని తమకు తోచునట్టి దేనినైననూ ఉత్తరువు ద్వారా చేయవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతియొక ఉత్తరువు దానిని చేసిన తరువాత వీలైనంత త్వరగా శాసనమండలి ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

శ్రీబాగ్ ఒప్పందంలోని చిరకాల వాగ్దానానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మరియు వికేంద్రీకరణను మరియు ఉత్తరాంధ్రతో సహా రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి అందించే ఉద్దేశ్యంతో మరియు అనివార్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు దారితీసిన కాలక్రమేణ ప్రాంతీయ ఆందోళనలను తగురీతిగా పరిగణనలోనికి తీసుకుని, ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ చట్టము, 2020 మరియు ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ రద్దు చట్టము, 2020లను చేయడం జరిగినందున;

మరియు, అదే సమయములో ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టము, 2014లో ఉద్దేశించిన విధంగా సదరు చట్టములు పూర్వపు రాజధాని ప్రాంతంలోని భాగస్వాముల ప్రయోజనాలను పరిరక్షించడానికి కృషిచేసినందుననూ.

మరియు, భాగస్వాములు విన్నవించుకొనుటకు తగిన అవకాశం కల్పించలేదనే కారణంతో పాటుగా మరియు సెలక్ట్ కమిటీకి పంపిన నిర్దేశమునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిలోని కొద్దిమంది సభ్యులు ప్రస్తావించిన కొన్ని అభ్యంతరాల కారణంగా సదరు చట్టములపై అనేక ఫిర్యాదులు మరియు కేసులు దాఖలు చేసినందుననూ.

మరియు, ఈ నేపథ్యంలో ప్రస్తావన అంశముపై మరింత అధ్యయనం జరపవలసిన అవసరం ఉన్నందున మరియు రాష్ట్రము యొక్క వికేంద్రీకరణ విధానానికి మరింత స్పష్టత ఇవ్వడానికి సంప్రదింపులు జరిపి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రంగా వివరించవలసి యున్నందుననూ.

మరియు, మరొకసారి భాగస్వాములు అందరితో మరిన్ని సంప్రదింపులు చేయడానికి మరియు వికేంద్రీకరణకు అనుకూలంగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని అన్ని ఆందోళనలను పరిష్కరించడానికి భవిష్యత్తులో సరైన శాసనాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా సదరు చట్టాలను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నందుననూ.

మరియు, విషయాలు ఆ విధంగా ఉండగా, బహుళ రాజధానులను ఏర్పాటు చేయటంతో సహా అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించడానికి సంబంధించి ప్రభుత్వము యొక్క సదుద్దేశ్యములన్నింటిని స్పష్టంగా వివరించడానికి ఇందుకు సంబంధించి చట్టము యొక్క నిర్మాణము మరియు నిబంధనలను మెరుగుపరచడానికి, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలయొక్క ఆకాంక్షలను నెరవేర్చడానికి మరియు పైన తెలిపిన అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యాలను సాధించడానికై తగిన శాసనాలను ముందుకు తీసుకురావడానికి సదరు చట్టములను రద్దు చేయాలని నిర్ణయించడమైనది.

తదనుసారంగా ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుచేయడానికి ఉద్దేశిస్తున్నది.

**బుగ్గన రాజేంద్రనాథ్**

ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ రద్దు బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బుగ్గన రాజేంద్రనాథ్
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసనసభ వ్యవహారాలు మరియు
వాణిజ్య పన్నుల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.